మొక్క నాటుతున్న విప్ లక్ష్మణ్ కుమార్

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మారంలో వన మహోత్సవం

ధర్మారం,జూలై9: నాటిన మొక్కల సంరక్షణ ప్రజల అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శీతల చెరువు సమీపాన ఉన్న సమ్మక్క,సారలమ్మ గద్దెల వద్ద మంగళ వారం నిర్వహించిన వనమహోత్సవానికి ఆయన హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లా డారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఫారెస్ట్ డిప్యూటి రేంజి అధికారి స్వాతి,ఎఫ్‌బీవో స్వాతి,సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసీ మాత, ఉపాధి హామీ ఏపీఎం నాడెం రవి, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, డైరెక్టర్లు,కాంగ్రెస్ గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కొడారి హన్మయ్య,చింతల ప్రదీప్ రెడ్డి,చింతల జగన్మోహన్ రెడ్డి,కాడె సూర్య నారాయణ, దేవి జనార్దన్,పాల కుర్తి రాజేశం, పాలకుర్తి రేణుక,జనగామ లక్ష్మీ,బద్దం అజయ్‌పాల్ రెడ్డి,సోగాల తిరు పతి,సెర్ప్ సీసీలు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

పెద్దపల్లి, జూలై9: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్ర మాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికా రులతో అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధా న్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ కలిసి వీసీలో పాల్గొ న్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటీ పనులు, వానకాలం పంటల సాగు, సీజ నల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సమీక్షిం చారు. వీసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ, జిల్లా స్థాయి క్యాడర్ ఉద్యోగుల బదిలీకి సం బంధించి నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగు ల జాబితా, ప్రస్తుతం ఉన్న ఖాళీల జాబితా శాఖల వారీగా ప్రదర్శించామని, 12 వరకు దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా బదిలీల నిర్వహణకు అవ సరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మంథని ఆర్డీవో వీ హనుమా నాయక్, డీపీవో ఆశాలత, డీఎం హెచ్‌వో కే ప్రమోద్ కుమార్, డీఆర్డీవో రవీందర్, డీఎఫ్‌వో శివయ్య, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్ పాల్గొన్నారు.

రెస్టారెంట్లపై మెరుపు దాడులు

కోల్‌సిటీ, జూలై 9: రామగుండం నగర పాలక సంస్థ పరిధి లోని పలు రెస్టారెంట్లపై అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని కేసీఆర్ కాలనీ, కవిత థియేటర్ ప్రాంతంలో సాప్రాన్ మండి పేరుతో నిర్వహిస్తున్న రెస్టారెంట్‌లో నిల్వ ఉంచి నాణ్యతగా, పరిశుభ్రంగా లేని ఆహార పదార్థాలను గుర్తించారు. వాటిని ఉపయోగించ కుండా ఫినాయిల్ పోశారు. నిర్వాహకులకు రూ.35వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సుల్తానాబాద్ రూరల్,జూలై 9: మండలంలోని ఐతరాజ్‌పల్లి లో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ మంగళవారం సిబ్బందితో మండలంలోని పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఐతరాజ్‌పల్లిలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని పెద్దపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి చారు. ఇందులో సంబంధిత అధికారులు ఉన్నారు.

హెచ్ఎంకు సన్మానం

ధర్మారం, జూలై 9: నల్ల లింగయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దుంపేటి రాజేశం బదిలీపై వెళ్తుండగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. దాదాపు 13 ఏళ్లకు పైగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నల్ల లింగయ్య పల్లి లో పనిచేసే ఇటీవల బదిలీలో భాగంగా సుల్తానాబాద్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాములపల్లికి బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెరుమాండ్ల అంజలి , హెచ్ఎం శశిధర్, టీచర్లు వసంత, వీ అరుణశ్రీ, మేడారం ప్రధానోపాధ్యాయులు అత్తే రాజారాం, రాజేందర్ రెడ్డి, ఎంపీ యూపీఎస్ గోపాల్ రావు పేట ప్రధానోపాధ్యాయులు మధున య్య, మేడారం ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు సంజీవ్, తెనుగు పల్లె హెచ్ఎం వనజ , వెంకటరమణ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కళ్యాణి, లలిత తల్లిదండ్రులు పాల్గొన్నారు

ప్రహరీ కూల్చివేత

జూలపల్లి, జూలై 9 : జూలపల్లిలో అక్రమ నిర్మాణాన్ని మంగళ వారం జీపీ సిబ్బంది కూల్చి వేశారు. చెన్నాడి మల్లారెడ్డి అనే వ్యక్తి పంచాయతీ ప్రహరీని ఆక్రమించుకుని నిర్మాణ పనులు చేప ట్టాడు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న జీపీ పాత గోడపై నిర్మా ణం చేపట్టడంతో పంచాయతీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీ పక్కన గ్రామ పంచాయతీ అనుమ తులు లేకుండా మల్లారెడ్డి రెండస్తుల భవనం నిర్మించడం చర్చనీయాంశగా మారుతుంది. భవన నిర్మాణ పనులకు ఏలాంటి అనుమతులు తీసుకోలేదని కార్యదర్శి లచ్చయ్య వివరణ ఇచ్చారు.

29న చలో కొత్తగూడెం

మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 9: కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థపై అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 29న తలపెట్టిన చలో కొత్తగూడెంను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయ కులు రియాజ్ అహ్మద్, కృష్ణ, రాజేందర్, రాములు, బీ. అశోక్, నరేశ్ పిలుపునిచ్చారు. మంగళ వారం ప్రెస్ భవన్‌లో సింగరేణి కార్మికుల సంఘాల ఐక్య వేదిక హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, ఐఎఫ్‌టీయూ (ఎస్‌వీ), టీఎన్‌టీయూసీలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం తలపెట్టిన సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ జేఏసీ ఆందోళన చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా జూలై 12న ఆర్జీ-1 జీఎం కార్యాలయం ముందు, 13న శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం, 15న ఆర్జీ-3 జీఎం కార్యాలయం, 16న మందమర్రి జీఎం కార్యాలయం, 19న ఆర్జీ-2 జీఎం కార్యాలయం, 20న బెల్లంపల్లి జీఎం కార్యా లయం, 22న కొత్తగూడెం జీఎం కార్యాలయం, 23న మణు గురు జీఎం కార్యాలయం, 24న భూపాలపల్లి జీఎం కార్యా ల యం వద్ద ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్రాలు స్పం దించకపోతే ఈ నెల 29న చలో కొత్తగూడెం పేరుతో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ఒక రోజు రిలే నిరహారదీక్ష చేయ నున్నట్లు తెలిపారు. దావు రమేష్, పోచమల్లు, మల్లేష్, క్రాంతి, సందీప్, చంద్రశేఖర్, రాజేశ్, అవినాశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఠాణా ఎదుట మహిళ బైఠాయింపు

రామగిరి, జూలై 9: న్యాయం చేయాలంటూ ఓ మహిళ న్యాయ పోరాటానికి దిగింది. అరగంటపాటు ఠాణా ఎదుట బైఠాయించి ఆందోళన చేసింది. తనను మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేసి నెల రోజులైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఆగ్రహించింది. చివరకు ఎస్ఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించింది. వివరాల ప్రకారం.. రామగిరి మండలం బేగంపేటకు చెందిన కోమలతకు కొన్నేండ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు పిల్లలు. భర్తతో విభేదాలు రావడంతో ప్రస్తుతం బేగం పేటలో ఉంటున్నది. అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాసరి శివకుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబర్చుకున్నాడు. ఆమె దగ్గర ఐదు తులాల బంగారం, రూ. 5లక్షలు తీసుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని అడిగితే మాట మార్చి, కుటుంబసభ్యులతో కలిసి గొడవకు దిగాడు. దీంతో కోమలత మే 25న రామగిరి ఠాణాలో ఫిర్యాదు చేసింది. శివకుమార్‌తోపాటు అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదైంది. అప్పటి నుంచి శివ కుమార్, కుటుంబ సభ్యులు గ్రామం నుంచి వెళ్లిపోయారు. ఇటు కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించారు. నెల దాటినా శివ కుమార్ లొంగిపోలేదు. పోలీ సులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోమలత సోమ వారం సాయంత్రం బేగంపేటలోని మెడికల్ షాపునకు వెళ్తుం డగా.. దారిలో శివకుమార్ తమ్ముడు శ్రీనివాస్, అతడి చెల్లెలు అడ్డుపడ్డారు. తమ అన్నపై పెట్టిన కేసు వాపస్ తీసుకోవాలని, లేదంటే చంపుతామని మరోసారి బెదిరించారు. దీంతో ఆమె అక్కడి నుంచే డయల్ 100కు ఫోన్ చేసింది. పోలీసులు వెంటనే అక్కడకి చేరుకొని, వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ జరిపి మంగళవారం విడిచిపెట్టారు. దీంతో కోమలత మంగళ వారం మధ్యాహ్నం 12గంటలకు రామగిరి పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించింది. నిందితుడి కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉన్నదని వాపోయింది. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. న్యాయం చేస్తామని ఎస్ఐ సందీప్ హామీ ఇవ్వడంతో ఆమె ఆందోళన విరమించింది.

షీటీంపై అవగాహన

జ్యోతినగర్(రామగుండం), జూలై 9: లింగాపూర్ ఏరియా లోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మంగళవారం షీ టీమ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్టేషన్ షీటీం సభ్యులు స్నేహలత, సురేశ్ విద్యార్థినులకు అవగాహన కల్పిం చారు. మహిళ భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్న షీ టీం మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుతుందని తెలిపారు. ఆపదలో తోడుగా మహిళలకు అండగా షీ టీమ్ పూర్తి భద్రత కల్పిస్తామని వారు భరోసా కల్పించారు.

వైభవంగా 'శీత్లా' ఉత్సవాలు

లంబాడితండాలో నృత్యాలు చేస్తున్న యువతులు

ఓదెల, జూలై 9: లంబాడితండాలో 'శీత్లా' వేడుకలను గిరిజనులు మంగళ వారం వైభవంగా నిర్వహించారు. ఏటా ఆషాడం, శ్రావణంలో తమ కుల దైవమైన శీత్లాదేవి వేడుకలను జరుపుతుంటారు. మహిళలు, యువతులు డీజే సౌండ్స్ మధ్యన నృత్యాలు చేస్తూ తరలి వెళ్లారు. పాడిపంటలు బాగుండాలని శీత్లాదేవిని వేడుకున్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని పూజలు చేశారు. వేడుకల్లో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, నాయకులు గుగులోతు నిమ్మనా యక్, వస్త్రంనాయక్, దేవిలాల్, పర్శనా యక్, లక్ష్మణ్, బైరి రవిగౌడ్, తీర్తాల రామన్న తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ధర్మారం,జూలై9: ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని జాతీయ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. పాఠశాలల్లోనే పుస్తకాలు, యూని ఫాంలు, టై, బెల్ట్, స్టేషనరీ సామగ్రి అమ్ముతు న్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని యాజమా న్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ రెహమాన్, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

సోలార్ వీధి దీపాలు ఏర్పాటు

కోల్‌సిటీ, జూలై 9: రామగుండం నగర పాలక సంస్థ 33వ డివిజన్ పరిధిలో సోలార్ వీధి లైట్లు ఏర్పాటు చేశారు. సింగరేణి ఓసీపీ-5 ప్రభావిత ప్రాంతం కావడంతో తమ డివిజన్‌లో రాత్రి పూట వీధి లైట్లు లేక అంధకారం నెలకొంటు న్నదని కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఇటీవల సింగరేణి అధికారులకు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని విన్న వించారు. ఇదేవిషయమై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లడంతో డివిజన్ అభివృద్ధికి సహకరించాలని అధికారులను ఆదేశించగా మంగళవారం సింగరేణి యాజమా న్యం సోలార్ వీధి లైట్లను ఏర్పాటు చేసింది. ఆ పనులను కార్పొరేటర్ పర్య వేక్షించారు. డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు సహకరించిన సింగరేణి అధికారులు, రామగుండం ఎమ్మెల్యేకు డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

డంప్ యార్డులోని చెత్తతో ఇబ్బందులు లేకుండా చర్యలు

బయో మైనింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, జూలై 9: పెద్దపల్లి మున్సిపల్‌తో పాటు ఇతర డంప్ యార్డుల్లో చెత్తతో ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. గౌరె డ్డిపేటలోని పెద్దపల్లి మున్సిపల్ డంప్ యార్డువద్ద బయో మైనింగ్ మిషన్(చెత్త శుద్ధీకరణ యంత్రం) మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమి షనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, పలు వురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'గౌరీ గుండాల'ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

సబ్బితం శివారులో రైతుల పంటపొలాల మధ్య ఉన్న గౌరీ గుండాల జలపాతాన్ని పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమ ణారావు అన్నారు. తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి గౌరీ గుండాల జలపాతాన్ని సందర్శించారు.జలపాతానికి సంబంధించిన వివరా లను పూర్తిస్థాయిలో గ్రామస్తుల నుంచి సేకరించి పర్యాటక ప్రాంతంగా చేసేందుకు అవసరమైన ప్రణా ళికలు రూపొందించాలని రెవెన్యూ , అటవీ శాఖ అధి కారులను సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, నాయకులు సందనబోయిన రాజేందర్ యాదవ్, కలబోయిన మహేందర్, గంట రమేష్, చంద శంకర్, చుంచు సదయ్య, కందుల అశోక్, ఎల గందుల ప్రదీప్‌లతో పాటు పలువురు అధికారులు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో ఏడుగురు జీపీ, ఏజీపీలుగా నియామకాలు

వెంకట సాంబమూర్తి, శ్రీనివాస్ లక్ష్మీరాజం

ఫర్టిలైజర్‌సిటీ/పెద్దపల్లి కమాన్/సుల్తానాబాద్, జూలై 9: జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టులో ఆరు నెలల కాలపరిమితికి గాను నూతనంగా సీనియర్ న్యాయ వాదులకు గర్నమెంట్ ప్లీడర్(జీపీ), అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్(ఏజీపీ)లుగా నియమి స్తూ మంగళ వారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి ప్రిన్సిపాల్ జిల్లా కోర్టుకు డీ వెంకట సాంబమూర్తి(జీపీ)గా, పెద్దపల్లి సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు కే శ్రీనివాస్(ఏజీపీ), మంథని సీనియర్, జూనియర్ సివిల్ కోర్టుకు కే వెంకట రాంరెడ్డి(ఎజీపీ), సుల్తానా బాద్ జూనియర్ సివిల్ కోర్టుకు ఎ లక్ష్మీ రాజం(ఏజీపీ), గోదావరిఖని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్, లేబర్ కోర్టు, అడిషనల్ జిల్లాకోర్టుకు జె రాజయ్య(ఏజీపీ), గోదావరిఖని ప్రిన్సిపాల్ జూని యర్, సివిల్ జడ్జి కోర్టుకు సీహెచ్ పద్మజ(ఏజీపీ), గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఎన్ కిషన్‌రావు(ఏజీపీ)గా నియామిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఓసీపీ-2లో కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు

రామగిరి, జూలై 9: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2లో రామగుండం రీజినల్ సింగరేణి దవాఖాన ఆధ్వర్యంలో కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపును జీఎం సుధాకర్ రావు మంగళవారం ప్రారంభిం చారు. క్యాంపు 3 రోజుల పాటు ఉంటుం దని, కాంట్రాక్ట్ కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యకమం లో ఎస్ఓటు జీఎం రఘుపతి, ఏఐటీయూసీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకట రమణ, పీఓ రాజేందర్, ఇంజనీరు నాగ రాజు, పీఎం మారుతి, రామారావు, సూ పరింటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ పద్మ, అధికారులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం, జూలై 9: వర్షాకాలం దృష్ట్యా పంచాయతీ కార్య దర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లలిత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీవో బైరి వేణుమాధవ్ తో కలిసి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

రిలేలో దీక్షలో కార్మికులతో ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, నాయకులు

గోదావరిఖని, జూలై 9: కేంద్ర ప్రభు త్వం బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం రామగుండం ఆర్జీ-1 జీఎం కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం కొనసాగించారు. జీడీకే 2 ఇంక్లయిన్‌కు చెందిన కార్మికులు 81 మంది దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరాన్ని ఏఐ టీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య సందర్శించి సంఘీభావం తెలి పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కి ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేట్ వారి కి ఇచ్చేందుకు చేపట్టిన చర్యలకు నిరసనగా సీపీఐ, ఏఐటీయూసీ నిరస కార్యక్రమాల్లో భాగంగా దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 12వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో బొగ్గు బ్లాక్‌లను వేలం వేసే కార్యాలయం వద్ద యూనియన్ తలపెట్టిన ధర్నాలు విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఇక్కడ ఏఐటీయూ సీ, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు ఎంఏ గౌస్, మద్దెల దినేశ్, రాజబాబు, లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్, బిట్టు వెంకటేశ్వర్లు, చెప్యాల మహేందర్‌రావు, జనగామ జదీశ్వర్, పడా ల కనకరాజు, రేణి కుంట్ల ప్రీతం, ఆఫీసు కార్యదర్శి తొడుపు నూరి రమేశ్‌కుమార్ ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 9: ఆర్జీ-2 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసి రెడ్డి సీతారామయ్య దీక్ష శిబిరాన్ని సంద ర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు పరిశ్రమ లను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుం దన్నారు. దానికి అనుగుణంగా తమ అను కూల కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూ రేలా బొగ్గు చట్టాలను సవరించిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని ప్రభుత్వ రంగ సంస్థలను రక్షిం చేలా చర్యలు చేపట్టాలని సూచించారు లేని యెడల ఆందోళన ఉధృతము చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, ప్రకాష్, రాజ రత్నం, అన్నారావు, బుర్రతిరుపతి,రవికు మార్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ 5లో అవగాహన కార్యక్రమం

గోదావరిఖని, జూలై 9: సింగరేణి ఓసీపీ 5పై మంగళ వారం ఆర్జీ-1 సింగరేణి ఏరియా దవాఖాన వైద్య ఆరో గ్య విభాగం డిప్యూటీ సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వ ర్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు గుండె సంబం ధించిన వ్యాధి, బీపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు గుండె, మధు మేహం, బీపీ లక్షణాలు, వ్యాధి రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, డాక్టర్ కే భాస్కర్ అవ గాహన కల్పిం చారు. అనంతరం కార్మికులకు వ్యాధి లక్ష ణాలపై వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ సందర్శించారు.ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, గని మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోరగోటి శ్రీనివాస్, కాంట్రాక్టర్ రవీందర్ ఉన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించండి

రామగిరి, జూలై 9: సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల పరిష్కారంలో చొరవ చూపాలని బాధి తులు మంగళవారం ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామ య్యకు వినతి పత్రం అందజేశారు. సింగరేణిలో 30 యేళ్ల సర్వీసు పూర్తి చేసి అనారోగ్యం కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయి డిపెండెంట్ ఉద్యోగం కోసం దర ఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారు పేర్లపై ఉద్యోగం చేశారనీ, రెండు పేర్లు ఉన్నాయనే కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వ కుండా గత 15 సం.ల నుంచి ఇబ్బందులకు గురి చేస్తు న్నారనీ, ఈ విషయంలో గుర్తింపు సంఘంగా యాజమా న్యంపై ఒత్తిడి తీసుకవచ్చి మారుపేర్ల పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

పెద్దపల్లి, జూలై9: విద్యుత్ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని టీజీఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ బొంకూరి సుదర్శన్ తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వంగిన 92 స్తంభాలను సరి చేశామని చెప్పారు. విద్యుత్ ప్రమా దాలు జరగకుండా తగు జాగ్రత్తలను పాటించాలని విద్యు త్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఎలిగేడు, జూలై 9: రైతులకు ఎరువులు, క్రిమిసంహా రక మందులు అందుబాటులో ఉంచాలని ఏవో మేర్గు ఉమాపతి తెలిపారు. మంగళవారం ఎలిగేడు, ధూళి కట్టలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించి ఎరువులను ఈపాస్ యంత్రం ద్వారా సరిచూశారు. ప్రతి దుకాణంలో మందుల విక్రయాల వివ రాలను ఈ పాస్ యంత్రంలో నమోదు చేయాలని యజ మానులకు సూచించారు. రికార్డుల్లో తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలన్నారు.

కేసీఆర్‌తోనే పల్లెల అభివృద్ధి

- మాజీఎమ్మెల్యే కోరుకంటిచందర్
- మాజీ ఎంపీపీ దంపతులకు సన్మానం

మాజీ ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పాలకుర్తి, జూలై9: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి పథం వైపు నడిచాయని మాజీ ఎమ్మెల్యే కోరు కంటిచందర్ పేర్కొన్నారు. ఇటీవల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మంగళ వారం మాజీఎంపీపీ వ్యాళ్ల అనసూయ రాం రెడ్డి దంపతులను సన్మానించారు. ఐదేళ్ల పాల నలో మండలానికి పెద్దదిక్కుగా ఉండి, బీఆ ర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నాయకుడు, ఎంపీపీ